


"పన్నెండు గంటలయ్యింది ఇది ఏమయిపోయిందో. ఇప్పుడే వస్తానని ఇట్టే వెళ్ళిపోయింది. నాకప్పుడే అనుమానం వచ్చింది. దాని మొహం చూసేనే అనిపించింది ఇదేదో ఇలాంటి పని చేస్తుందని. ఎంత మోసం ఎంత మోసం! అందుకే వీళ్ళనినమ్మకూడదని పిన్ని చెబుతూంటుంది నాకు బుద్ధి లేదు సరే! మీ బుద్ధేమయ్యింది ? ఏదోలే పిల్ల ఎంత అవసరంలో అడిగిందో లెమ్మని మూడు రూపాయలిమ్మన్నా ననుకోండి. చిల్లర లేకపోతే లేదని చెప్పాలిగానీ ముక్కూమొహంతెలీని దానికి ఏభై రూపాయల నోటు ఇచ్చి మిగిలిన చిల్లరతెమ్మంటే తెస్తుందా!

నాబోటి వెర్రి బాగుల్దనుకున్నారా ఏవన్నా నా, ముప్పై రూపాయలముష్ఠి నేత చీర తెచ్చి ఎనభై రూపాయలని చెప్పడానికి? తేరగా దొరికిందని చక్కా పట్టుకుపోయింది. ఖర్మం ప్రొద్దునే ఏ వెధవ తుమ్మి తేలెవానో చేతులారా ఏభై రూపాయలుగంగలో పోసేసుకున్నాం. అలా బెల్లంకొట్టిన రాయిలా కూర్చోబోతే నాలుగు వీధులూ తిరిగి ఆ దొంగ ముఖం దొరుకుతుందేమో చూడ రాదూ! నేనేమన్నా నగలు కొనుక్కురమ్మన్నానా అలా బిగుసుకుపోయికూర్చున్నారు· అయినా కాపురానికొచ్చి ఆరేళ్ళనుంచీ చూస్తున్నానుగా మీ పత్తా!

ప్రొద్దుటి నుంచీ చెప్పిన మాట చెప్పకుండా, నణిగిన మాట నణక్కుండా పోరు పెడుతున్న భార్య భాగోతాన్నివింటూ ముందుకంగారు పడిపోయి తర్వాత ఆమె తిట్టినట్టు రాయిలా కూర్చుండిపోయి. తిట్లు తిన్నాక గబుక్కున చొక్కా వేసుకుని గుమ్మందాటి చెప్పులు వేసుకోవడం మర్చిపోయి, మళ్ళీ యింట్లోకొచ్చి చెప్పులు తొడుక్కుంటూ భార్యచేత యింకా ఇక్కడే వున్నారా అనే తిట్టుతో అడిగించుకొని వీధిలో పడ్డాడు చలపతి ఉరఫ్ గజపతి.

గజలక్ష్మిని భార్యగా తెచ్చుకొన్న రెండేళ్ళకి తనను అంతా గజపతీ అని పిలుస్తుంటే కాబోలనుకొని అసలు తన పేరే మర్చిపోయాడు చలపతి అఫీసులో 'గజపతి' అని సంతకం పెట్టి నాలిక్కరచుకొని కొట్టేసిన సంఘటనలూ వున్నాయి.

సరాసరి కాఫీహొటల్ కొచ్చాడు గజపతి. ఈరోజు ఉదయం ఇంటి దగ్గర కాఫీతాగే అదృష్టం ఎలానూ లేదుగాబట్టి ఇడ్లీ తిని కాఫీ తీసుకున్నాక నాలుగు వీధులూ తిరగమన్న భార్య మాటలు గుర్తుకొచ్చి ఓ సిగరెట్ ముట్టించి బయల్దేరాడు

అసలు సంగతేమటే చాకలి బట్టలు సరిగ్గా టైముకి తీసుకురావటేదని. ఇంట్లో తన పెళ్ళికి ప్రజెంటేషన్‌గా వచ్చిన కరెంటు ఇస్త్రీపెట్టె ఎలానూ వుందికదాని. ఇంటికి వచ్చి బట్టలు వుతకడానికో అమ్మాయిని మాట్లాడింది గజలక్ష్మి. అందుగ్గాను గజపతి కొన్ని సందేహాలు వెలిబుచ్చాడు "వాళ్ళు సరిగ్గా ఉతుకుతారా! మనం ఇస్త్రీ చేసుకొంటే మడతలు అవీ సరిగ్గా వస్తాయా? కాటన్ బట్టలు, టెరికాటన్ బట్టలూ కాలి.... ....?" ఇంకా ఏదో అనబోయాడు గానీ గజలక్ష్మి అడ్డుపడింది.

"శుభ్రంగా ఉతుకుతారు. నాల్గు రోజులు పోతే ఇస్త్రీ చేసుకోవడం మనకీ అలవాటు అవుతుంది. దగ్గరుండీ బట్టలు జాగ్రత్తగా ఉతికించుకోవచ్చు. ఎదురింటావిడ, ఈపక్కింటావిడా. ఆ డాబా యింటావిడా.... వీళ్ళంతా ఉతికించుకోవటల్లేదూ. నెలకి ఎనిమిది రూపాయలు. అన్ని బట్టలూ ఇంచక్కా దగ్గరుండి ఉతికించుకోవచ్చు" అంటూ ఇంచక్కా తల తిప్పుతూ చెప్పింది.

నజపతిమాటాడలేదు. మర్నాడు ఉదయం చంద్రావతి ఉతికే డ్యూటీలో జాయినయింది

"ఆఁసారా ఎంత బాగా ఉతికిందో. పాపం పిల్ల వినయంగా గానే వుందండి శుభ్రంగానే పని చేసింది" అంటూ రాత్రి భర్తకి భోజనం వడ్డిస్తూ తెగమెచ్చుకున్నది గజలక్ష్మి.

పక్కింటావిడ సహాయంతో ఇస్త్రీ చెయ్యటమూ మొదలెట్టింది. ఎంతసేపూ చీరలు, నగలు. సినిమాలూ, పిండివంటలూ ఈపోసికోలు బురకంటే యిలాంటి వ్యాపకం వుండటం మంచిదే అనుకున్నాడు గజపతి. అందు గురించి అతనేమీ కామెంటు చేయదల్చుకోలేదు సైలెంటుగా వుండిపోయాడు. చంద్రావతికి మర్నాడుదయం ముచ్చటపడి గజలక్ష్మి కొత్త కాఫీ యిచ్చినందుకు ముసిముసిగా నవ్వుకున్నాడు.

మూడు రోజులైతే బాగానే జరిగిపోయింది నాలుగో రోజుదయం ఆదివారం.

"అమ్మగారూ ఓ మూడు రూపాయలుంటే ఇప్పించండి. సానా అవసరం ఒచ్చినాయి. లెగ్గానే యిలా అడుగుతున్నందుకు ఏమీ అనుకోమాకండి మానాయనమ్మగారు వూల్లోలేరు. వుంటే అక్కడికెళ్ళి అడిగేదాన్ని. బాలా అవసరం వచ్చిందమ్మా" అంటూ చంద్రావతి ప్రాధేయపడింది.

మూడ్రూపాయలేగదా! పాపం ఏమవసరం వచ్చిందో. అనుకుని భర్త దగర కొచ్చింది గజలక్ష్మి. గజపతి యింకా నిద్రలోనేవున్నాడు జేబులన్నీ వెదికింది ఎక్కడామూడు రూపాయల చిల్లర దొరకలేదు. విసుక్కుని భర్తని లేపి అడిగింది.

"స్టవ్ మీద పాలు పొంగిపోతున్నాయ్. తొందరగా యిచ్చి పంపండి" అన్నది గజలక్ష్మి. పాలు పొంగడానికి. డబ్బు లివ్వడానికి సంబంధం ఆ నిద్ర కళ్ళమీద అర్థం కాలేదు గజపతికి.

జేబులో ఏభై రూపాయల్నోటు తప్పితే చిల్లరలేదు. ఇంటో కేవన్నా కావాలాఅనిఅడిగాడు ఏవీ అక్కర్లేదన్నదావిడ. తను సిగరెట్ పెట్టె తెప్పించుకుంటేచిలరొసుంది అప్పుడు మూడురూపాయలు ఇవ్వవచ్చు అనుకున్నాడు. ప్రొద్దున్నే పాడు సిగరెట్లేమిటని భార్య విసుక్కుని కాఫీ రుచి పాడు చేసుందని భయపడి చివరికి ఆ ఏభై నోటు చంద్రావతికిచ్చాడు

**ఇంతకీ నాకొచ్చాయి తిప్పలు - ఓరిభగవంతుడా ఏభైనోటు ఇచ్చానే అనుకో, పోయాయే అనుకో, నాకీ పోరేమిటి! పైగా దాని సొగసుచూసి ఇచ్చానా..... దీని నోటికెంతొస్తే అంతే నాఖర్మ. ఏ నాటి ఖర్మో ఈ నాడు పెళ్ళాంగా దాపురించింది.**



మూడు తీసుకుని మిగిలిన చిల్లర తెమ్మని చెప్పి.

ఆమె వెళ్ళిన పది నిమిషాలకి వీధి గుమ్మంకేసి చూస్తూ "ఇంకా రాలేదేమిటి?" అంటూ మొదలెట్టింది గజలక్ష్మి. టైము గడుస్తున్నకొద్దీ ఈమె ఆరాటంకూడా పెరిగిపోతోంది ఈ గందరగోళంలో కాఫీ డికాషన్ కాస్తా ఒలకబోసింది మౌనంగా కూర్చున్న భర్త చలపతిమీద విరుచుకుపడింది.

అందుకని పాపం గజపతి హాయిగా సిగరెట్టు కాల్చుకుంటూ ప్రొద్దునే, సరదాగా వీధులన్నీ తిరుగుతున్నాడు. చంద్రావతికోసం కాదు అసలు ఆమె అలా పారిపోతుందని తను అనుకోవటల్లేదు. అదంతా తన భార్య కంగారేనని అతని గాఢ నమ్మకం.

అలా తిరిగి తిరిగి మిత్రుడు మూర్తితో మరోసారి కాఫీ సేవించి హాయిగా పన్నెండున్నరకి ఇల్లు చేరుకున్నాడు గజపతి.

"ఆ అమ్మాయొచ్చిందా?" అనడిగాడు గుమ్మంలో అడుగు పెడుతూనే అక్కడే తచ్చాడుతున్న భార్యతో.

"ఏం మీకుగానీ కనిపించిందా? నాలుగు చివాట్లేసారా?" అడిగింది.

"ఊహులేదు. వచ్చిందేమోనని...." నసిగాడు.

"ఉద్ధరించారు. ఇంచక్కా వీధులనీ, బలాదూర్ తిరిగొచ్చారా? ప్రొద్దుటనుంచి మతిలేక ఛస్తున్నాను పోయాయ్. మనకి ఋణంలేవు. ఏభై రూపాయలూ బూడిదలో పోసినట్లే. ఛీ.. ఛీ వెధవ మనుషులు. ఒక్కణ్ణీ నమ్మడానికి వీలులేదు. వచ్చిన రెండు రోజులూ ఏం వినయం నటించిందని. దాని మొహం మండా! ఎర్రగా బుర్రగా... అవునూ నేను మూడు రూపాయలిమ్మన్నాననుకోండి, మీరు ఏభై రూపాయల్నోటు ఎందుకివ్వాలి... నా మొహంచూసి చెప్పండి దాని షోకు చూసి ఐస్సైపోయారు. పాడుముండ కళ్ళు ఇట్టిట్టా చికిలించేసరికి నిద్రకళ్ళలో రంభలా కనుపించింది. బిత్తెడు జాకెట్టేసుకొని పైట జార్చుకుని. ఛీ! ఛీ! ఛీ! దానికి బుద్ధిలేకపోయింది. మీకైనా వుండొద్దూ? ఆపలాన్న వళ్లు మర్చిపోయి ఐదు రూపాయలనుకొని ఏభై రూపాయల్నోటు ఇచ్చేసారు. నేనెక్కడ చూసి చచ్చానోనని ఈ నాటకం అంతాను. ఎందుకలా ఖిడిగుడ్లేసి చూస్తారు.

మీ బాగోతం నాకు తెలీదనుకున్నారా? మీ మగాళ్ళ సంగతి నాకు బాగా తెలుసు. ఆడది కనుపిస్తే చాలు వెధవ జబ్బు వెధవ జబ్బని"...

ఆ తర్వాత గిన్నెల చప్పుడు తప్ప మరేమీ మాటలు వినిపించలేదు గజపతికి. చివరికి వ్యవహారం తన మీదికి మళ్ళినందుకు లోలోన విసుక్కోవడం తప్పించి తన నిర్దోషిత్వాన్ని ఋజువుపర్చుకొనే మార్గం లేక తలబాదుకున్నాడు. ఆ తర్వాత నేలకేసి కాళ్ళుబాదుకున్నాడు. ఏబై రూపాయలు పోయినందుకు కాదు గాని ఇంకా భార్యచేత ఎన్నిచివాట్లు తినాలో. ఎన్ని రోజులు, నెలలు ఎన్ని సందర్భాల్లో ఈ అపవాదులు భరించాలిరా భగవంతుడా అన్నదే గజపతి బాధ

"నాకు బ్రతిమిలాడే ఓపికలేదు వచ్చి కంచం దగ్గర కూర్చోండి" భార్య కసురులాంటి పిలుపు తర్వాత గ్లాసు విసిరిన చప్పుడు ఓ సారి నెత్తి తడుముకుని ఆ కొట్టినది తన నెత్తి మీద కాదని నిర్ధారించుకున్నాక గబుక్కున లేచి వెళ్ళి కంచం ముందు కూర్చున్నాడు

"ప్రొద్దున్నే మనసు పాడైంది. వెధవది. దరిద్రగొట్టుది. దొంగ ముండ కూరేం చెయ్యలేదు. ఊరగాయ ముక్కేసుకు తినండి" అంటూ ఓ పావు కేజీ ఆవకాయ భర్త కంచంలో కుమ్మరించింది. గజపతి ఏమీ మాట్లాడలేదు. మాటాడితే మరీ రెచ్చిపోతుందని పెళ్ళైన మూణ్ణాడే తెలుసుకున్నాడు.

"నిజం చెప్పండి. దానికా యాభై రూపాయలు ఇవ్వాలనే ఇచ్చారు కదూ" అతని కళ్ళలోకి చూస్తూ ముద్దనోట్లో పెట్టుకోబోతున్న అతని చేతిని పట్టుకుని అడిగింది గజలక్ష్మి

పాపం గజపతికి ఏడుపొచ్చింది ఒంటరిగావుంటే భోరుమని ఏడ్చేవాడే కాని తమాయించుకున్నాడు దీనంగా భార్య ముఖంలోకి చూసాడు కోప్పడుతున్న తల్లి ముఖంలోకి కొడుకు చూసినట్టుగా చూసాడు

ఆ తర్వాత అతనికి చాలా కోపం వచ్చింది. కంచాన్ని ఒక్క తోపు తన్నేసి వెళ్ళిపోదామనిపించింది. చాచి భార్య చెంపమీద కొడదామనిపించింది కాని ఏమీ చెయ్యలేకపోయాడు గజలక్ష్మి ఏమనుకుందో ఏమో మౌనంగా వుండిపోయింది

చెయ్యి కడుక్కుని కాస్సేపు పడుకుందామనుకున్నాడు గజపతి. అయితే కార్యసణుగుడులో నిద్రపడుతోందా, అసలు పడుకోనిస్తుందా? ఈ చంద్రావతికి ఆమాత్రం బుద్ధిలేకపోయిందా గంటకో రెండుగంటలకో వచ్చి కనుపించి చెప్పడం లేకుండా అలావెళ్ళిపోవడం ఏం బాగులేదు. గజం అన్నట్టు నిజంగా ఆమె ఎత్తుకుపోయిందా! పాపం ముఖం అలాఅనిపించటంలేదే. ఒకవేళ అంత అవసరం వచ్చిందనుకో అడిగితే కాదంటానా? ఇలాంటి ముంగు
(టూరని ఆఫీసులో రాజబాబు




**వితంతు**


ఇంగ్లీషు క్లాసులో అనువాదం చేయిస్తున్నారు మాస్టారు

"వెడ్ లెస్ సెంట అంటే ఏమిట్రా సుధాకర్?" అడిగారు మాస్టారు.

"వితంతు సుగంధం సార్!" ఠక్కున సమాధానం చెప్పాడు సుధాకర్

- సుచంద్ర (ఖమ్మం)

# క్రోక్విల్



ఆంధ్రప్రదేశ్ క్రోక్విల్ కబ్ ప్రథమ వార్షికోత్సవం విజయవాడ కాకాని గిల్డ్ హాలులో జరిగింది. ఆ నాటి సభకు ఆంధ్రపత్రిక సంపాదకులు శ్రీ శివలెంక రాధాకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేశారు. చిత్ర నిర్మాత, రచయిత శ్రీ ఎమ్.వి.ఎల్ ప్రధాన ఉపన్యాసకులుగా వేదిక నలంకరించారు. ప్రముఖ కార్టూనిస్టు డా. జయదేవ్‌బాబు సభకు అధ్యక్షత వహించారు.

సభను ప్రారంభిస్తూ డా. జయదేవ్‌బాబు గడచిన సంవత్సరం క్రోక్విల్ క్లబ్ కార్యకలాపాలను సమీక్షించారు. ఆర్థిక వనరులు అంతగా లేకపోయినా వున్నంతలో కార్యక్రమాలను నిర్వహించి యువ కార్టూనిస్ట్‌లకు క్లబ్ ప్రోత్సాహాన్ని అందించగలిగింది అన్నారు. క్రోక్విల్ న్యూస్ పేరిట కార్టూనిస్ట్‌లకోసం ప్రత్యేకంగా ఒక ద్వైమాస పత్రికను ప్రారంభించి ఘనవిజయాన్ని సాధించింది అన్నారు.

ఆ తరువాత క్రోక్విల్ న్యూస్ వార్షికోత్సవ ప్రత్యేక సంచికను శ్రీ శివలెంక రాధాకృష్ణ ఆవిష్కరించారు. గత పాతిక ముప్ఫయి సంవత్సరాలుగా కార్టూన్‌ల సాయి నానాటికీ పెరుగుతూ వస్తోందంటూ ఆయన క్రోక్విల్ కబ్ యువకార్టూనిస్ట్‌లు చేస్తున్న కృషిని అభినందించారు.

ఈ వార్షికోత్సవ సభకు ఆంధ్రదేశం నలుమూలల నుంచే కాక, తమిళనాడు, ఒరిస్సా, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా దాదాపు వంద




సగం

"ఇదేటండమ్మగారూ! ఎనభై రూపాయలకీ నలభైయ్యే ఇచ్చారు" అడిగింది పాలమనిషి గంగారత్నం

"ఇవి పాలకి ఇచ్చింది నీళ్లకి తర్వాత ఇస్తాలే" అంది సుశీలమ్మ సావధానంగా

-కె దక్షిణామూర్తి ఉప్పుటూరు)

అప్పుడప్పుడు చెబుతుంటాడు... ఇంత నాకొచ్చాయి తిప్పలు-ఓరి భగవంతుడా ఏభైనోటు ఇచ్చానే అనుకో పోయాయే అనుకో. నాకీ హారేమిటి పెగ దానిసొగసు చూసి ఇచ్చానా దీనినోటికెంతొస్తే అంతే నాఖర్మ. ఏనాటి ఖర్మో ఈనాడు పెళ్ళాంగా దాపురించింది

ఎదురింటావిడకీ, పక్కింటావిడకీ, ఆ డాబాఇంటావిడకీ ఈసంగతి అంటే బట్టలుతికే చంద్రావతి ఏభై రూపాయలు పట్టుకుని పారిపోయిందని చెప్పడాని గబగబా వెళ్ళింది గజలక్ష్మి అందుకే నిద్రపోదామని పయత్నింనాడు గజపతి

ఎదురింటావిడ చాలా సానుభూతి చూపించింది. ఆమధ్య వాళ్ళింట్లో మాటువేసినిస్తానని ఇత్తడిగిన్నె ఎత్తుకుపోయిన వైనం జ్ఞాపకమొచ్చినట్టు చెప్పింది

అలానే పక్కింటావిడ పద్దెన్నది గంటలకే చాలా ఆశ్చర్యాన్ని ప్రకటించింది ఇప్పుడు తీరుబడిగా మద్రాసులో వాళ్ళ బావగారింటో ఎత్తుకుపోయిన సీలు కంచం గురించి చెప్పింది

ఆ డాబా ఇంటావిడ అంతా విన్నది అలాగా అన్నది. హారిబుల్ అన్నది అంతేనండి ఈ రోగ్స్‌ని నమ్మకూడదు మెత్తగా వుంటారు. తియ్యగా మాటాడతారు ఓసారి బొంబేలో ఏమైందంటే అంటూ వాళ్ళాయిన పర్సు కొట్టేసిన విషయం చెప్పింది. అయితే ఆ పర్సులో డబ్బుల్లేవని మాత్రం చెప్పలేదు


ఇంతలో సదరుదొంగ, చంద్రావతి వచ్చింది గజలక్ష్మి గుమ్మం ముందు నిల్చుని 'అమ్మగారూ' అంటూ రెండుసార్లు పిలిచింది. ఎదురింటావిడ పక్కింటావిడ గబుక్కునవచ్చి గుమ్మాల్లో నిల్చున్నారు డాబా ఇంటావిడ కిటికీలోంచి తొంగి చూస్తున్నది గజలక్ష్మి గబగబా ఇంటికొచ్చింది కళ్ళు నలుము కుంటూ గజపతీ లేచివచ్చాడు

"ఏభై రూపాయలట్టుకుని ఎల్లిపోయానని కంగారుపడిపోతున్నారా అమ్మగరూ ఇయ్యాల ఆదివారం కదండి ఎక్కడా హొద్దుటేల సిల్లర దొరకలేదు మా చంటోడికి జొరం వొచ్చిందమ్మగారూ ఆడి ఆసుపత్రికి తీసుకెలా అక్కడాలస్యమై పోయిందమ్మా మీరేమనుకుంటున్నారోనని చాలా బాదేసిందమ్మగారూ! మరోలాగ అనుకోమాకండి. ఇదిగోనండమ్మా సిలర నలభైఏడు రూపాయలూనూ." అంటూ చిలర ఇచ్చింది

గజపతి భార్య ముఖంలోకి చూసాడు

ఆ ముఖం చూస్తే 'బుజగించాలన్నంత జాలివేసింది. ❋

ధమ వార్షికోత్సవం




మంది కార్టూనిస్టులు విచ్చేశారు. శ్రీ ఎమ్. వి. ఎల్. తమ ప్రసంగంలో ఏ గ్లాసులో పోసుకుంటే ఆ రంగు సంతరించుకునే శంకులో పోసిన తీర్థం ఈ క్రోక్విల్ క్లబ్ అంటూ భారత దేశానికి జాతిపిత బాపూజీ అయితే తెలుగు కార్టూనిస్టుల జాతిపిత బాపు అని చమత్కరించారు. విదూషకుడు తన బాధను దిగమ్రింగుకుని ఇతరులను నవ్వించే విధంగా కార్టూనిస్టులు తమ గోడును మరుగుపరచి, పాఠకులను రంజింపచేయాలని సూచించారు. క్రోక్విల్ క్లబ్ ప్రణాళికలకు దోహదపడవలసిందిగా కార్టూనిస్టులకూ, పత్రికా సంస్థలకూ పిలుపునిచ్చారు

శ్రీ కాటూరి, విజయ, సుకుమార రెడ్డి, శంబంగి, వి. రాజా మొదలయినవారు ప్రసంగించారు. సభాకార్యక్రమాని, సమీక్షిస్తూ కబ్ కార్యదర్శి శ్రీ శంకు వచ్చే సంవత్సర కాలంలో ఆర్థిక అవసరాలు ఎక్కువ అవుతూన్న కారణంగా క్లబ్ సభ్యత్వ రుసుము సాలుకు రు. 12/- నుంచి రు 18/-కి పెంచుతున్నట్లు తెలియజేశారు. ఈ ఉగాది నుండి వచ్చే ఉగాదివరకూ తెలుగు పత్రికలలో వెలువడే కార్టూన్‌లను తరగతుల వారీగా గుర్తించి, అత్యున్నతమైనవాటికి పైవార్షికోత్సవ సభలో అవార్డులివ్వడం జరుగుతుందని తెలియచేశారు శ్రీ శంకు వందన సమర్పణతో ఆనాటి సభ ముగిసింది అటు తర్వాత మిమిక్రీ కళాకారుడు శ్రీ హెచ్ ఆర్. కోలా, హైదరాబాదు ప్రదర్శన ఇచ్చారు.